# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 242 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 07 ఆగస్టు 2026 | పేజీలు :4




## జనగామ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

- 47 ఎజెండా అంశాలకు ఆమోదం

3




### సైబర్, లైంగిక వేధింపుల నివారణతోనే

# మహిళలకు భద్రత

- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి

**జనగామ, మన చౌరాస్తా :** లైంగిక, సైబర్ వేధింపుల నివారణపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెరిగినప్పుడే మహిళలకు పూర్తి భద్రత చేకూరుతుందని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గద్వాల విజయలక్ష్మి స్పష్టం చేశారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జాతీయ, రాష్ట్ర మహిళా కమిషన్ల సంయుక్త ఆధ్వర్యంలో 'ప్రివెన్షన్ ఆఫ్ స్టాకింగ్ అండ్ సైబర్ స్టాకింగ్' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి మహిళకు మహిళా కమిషన్ అండగా ఉంటుందని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బాధితులు భయపడకుండా ఠాణాలో ఫిర్యాదు చేసి, ఎఫ్ఐఆర్ నమోదు అయ్యేలా చూడాలన్నారు. సఖి కేంద్రాలు, లీగల్ ఎయిడ్, పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. వేధింపులకు గురిచేయడం తీవ్ర నేరమని, "నో" అంటే "నో" అనే సంస్కృతిని సమాజం గౌరవించాలని పేర్కొన్నారు. బిఎన్ఎస్ (BNS) సెక్షన్78 ప్రకారం స్టాకింగ్‌కు పాల్పడితే 3 నుండి 6 ఏళ్ల వరకు జైలు శిక్ష పడుతుందని



హెచ్చరించారు. వేధింపులు ఎదురైతే డిజిటల్ ఆధారాలు (స్క్రీన్‌షాట్లు) భద్రపరుచుకుని 100, 112, 181, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను ఆశ్రయించాలని తెలిపారు. ఈ సదస్సులో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డా. శ్రీధర్ రాజు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీడబ్ల్యూఓ బెన్షాలోమ్, మహిళా కమిషన్ సభ్యులు కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేత, శశికళ యాదవ్ రెడ్డి, ఎన్. రాధాబాయి, సదా లక్ష్మీ, కార్యదర్శి బి. పద్మజా రమణ, ఏసీపీ నర్సయ్య, అదనపు డీసీపీ బాలస్వామి, వెంకటరమణతో పాటు వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా కమిషన్ సిబ్బంది పాల్గొన్నారు.



### తెలంగాణ సాధనలో జయశంకర్

# సార్ పాత్ర మరువలేనిది

- జనగామ ఎమ్మెల్యే పల్లా




# wanted

## విలేకరులు కావలెను




మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# ఆసుపత్రి, బాలసదనంలో నాణ్యమైన వసతులు కల్పించాలి

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి



జనగామ, మన చౌరాస్తా : ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు, బాలసదనంలో చిన్నారులకు మెరుగైన విద్య, పోషకాహారం అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి ఆదేశించారు. గురువారం జిల్లా పర్యటనలో భాగంగా ఆమె జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద ఉన్న బాలసదనాన్ని సందర్శించారు. ఆసుపత్రిలోని మహిళా సర్జికల్, మెడికల్ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి ఆరోగ్యం, అందుతున్న సేవలపై ఆరా తీశారు. రోగులకు పండ్లు పంపిణీ చేసి ధైర్యం చెప్పారు. వార్డులలో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ సరిగ్గా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం బాలసదనంలో చిన్నారులతో ముచ్చటించి, అక్కడ అందిస్తున్న అల్పాహారం, భోజన మెనూ, పరిశుభ్రత, రాత్రి వేళల్లో భద్రతా చర్యలను తనిఖీ చేశారు. చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ "1098" అని పిల్లలు వెంటనే చెప్పడంపై ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డీడబ్ల్యూఓ బెన్షాలోమ్, మహిళా కమిషన్ సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజలింగం, వైద్యాధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వరాలయంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ పూజలు



**పాలకుర్తి, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గద్వాల విజయలక్ష్మి జిల్లా పర్యటన సందర్భంగా పాలకుర్తి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, మహిళలకు రక్షణ, సాధికారత, శ్రేయస్సు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులను అడిగి ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాముఖ్యత తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీ ప్రసన్న, ఆర్డీఓ కిరణ్ ప్రకాష్, తహసీల్దార్ సరస్వతి, వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య, మహిళా కమిషన్ సభ్యులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.





## జయశంకర్ సార్ ఆశయాలను భావితరాలకు చాటాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జనగామ, మన చౌరాస్తా : ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలు, భావజాలం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, జనగామ మున్సిపల్ చైర్పర్సన్ కడకంచి బాలమణి, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అధికారులు అందరూ హాజరై, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, వైటిడిఎ సభ్యులు లక్ష్మి నారయణ నాయక్, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామేశ్వర చారి, ఆరే కుల క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు లింగాజి, జిల్లా బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి హరీష్, బిసి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షులు గంగ భవాని , ఇతర కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, ఐడిఓసి సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గడువులోగా ఓపెన్ స్కూల్ ప్రవేశాల లక్ష్యాలను పూర్తి చేయాలి


**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (TOSS) ద్వారా నిర్వహిస్తున్న ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ ప్రవేశాలను ఈ నెల 17వ తేదీలోగా నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో డీసీఈబీ, ఉల్లాస్, టాస్ ప్రవేశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. డీసీఈబీ నూతన కార్యవర్గం విద్యా లక్ష్యాల సాధనకు అంకితభావంతో పనిచేయాలని, ప్రశ్నపత్రాల ముద్రణ నుంచి మూల్యాంకనం వరకు ప్రతి దశలోనూ పూర్తి గోప్యత, పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బడి మానేసిన వారు, మహిళలు, కార్మికులు ఓపెన్ స్కూల్ విధానాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రచారం నిర్వహించాలని, స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో నమోదు పెంచాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరానికి ఎస్ఎస్‌సీలో 974, ఇంటర్మీడియట్‌లో 1,396 మంది ప్రవేశాలే లక్ష్యంగా మండలాల వారీగా బాధ్యతలు కేటాయించినట్లు తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ఫీజు రాయితీలపై విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. దీంతోపాటు ఉల్లాస్ (ULLAS) కార్యక్రమంలో నిరక్షరాస్యులను భాగస్వాములను చేయాలని, పెండింగ్‌లో ఉన్న పాఠశాల యూనిఫాంల కుట్టు పనులను త్వరగా పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ఏడీ శ్రీనివాస్, జిసిడిఓ గౌసియా బేగం, ఏపీడీ నూరుద్దీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## ముల్కనూర్‌లో తల్లిపాల వారోత్సవాలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంగన్వాడీ ఆరవ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పుట్టిన శిశువుకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని, అవి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. జననం నుంచి తొలి ఆరు నెలల వరకు చిన్నారులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఇతర ఆహార పదార్థాలు ఇవ్వవద్దని సూచించారు. తల్లులు పోషకాహార విలువలను తెలుసుకుని సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణ కోసం వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాటు గోరింటాకు వేడుకలు నిర్వహించారు. అలాగే చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు పోచంపల్లి రాజిరెడ్డి, సీడీపీవో స్వరూప రాణి, పర్యవేక్షకురాలు పారిజాత, వార్డు సభ్యులు సుంచు చంద్రమౌళి, నాయకులు నరేందర్ గౌడ్, వైద్యశాఖ పర్యవేక్షకురాలు రత్నప్రభ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సుధారాణి, ఏఎన్ఎం కళ, అంగన్వాడీ కార్యకర్తలు రజిత, లలిత, శోభ, రాధిక, రాధ, సరోజన, రమాదేవి, నిర్మల, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.



## తెలంగాణ సాధనలో జయశంకర్

# సార్ పాత్ర మరువలేనిది

**– ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ ఉద్యమానికి తొలి బీజాలు వేసి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు బలమైన సిద్ధాంతాన్ని అందించిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కొనియాడారు. జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం జనగామ పట్టణంలోని 11వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జీవితాంతం తెలంగాణ కోసం పరితపించిన జయశంకర్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు భవిష్యత్ తరాలకు దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. జనగామ పట్టణంలో జయశంకర్ గారి విగ్రహ ఏర్పాటుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి తగిన స్థలాన్ని గుర్తిస్తే, విగ్రహ నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును తానే వ్యక్తిగతంగా భరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం అందించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**స్టేషన్ ఘన్‌పూర్, మన చౌరాస్తా :** పేద వర్గాల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్ మండలం నమిలిగొండ శివారులోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన 2లక్షల 50వేలతో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ మరియు లక్షా 50వేలతో హైమాస్ లైట్లను ప్రారంభించారు. 40లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నమిలిగొండ గ్రామంలో 23లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలతో నిర్మించనున్న కూడా రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు, మహిళా, పేద వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, నమిలిగొండ సర్పంచ్ కోమల, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.






# జనగామ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**47 ఎజెండా అంశాలకు ఆమోదం**

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పురపాలక సంఘ కార్యాలయంలో చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం కౌన్సిల్ సాధారణ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ పరిధిలోని పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై కౌన్సిల్ సభ్యులతో సుదీర్ఘంగా చర్చించారు. కౌన్సిల్ ముందు ఉంచిన మొత్తం 49 ఎజెండా అంశాల్లో 47 అంశాలకు సభ్యులు ఆమోదం తెలపగా, 2 అంశాలను నిలిపివేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ బాలమణి మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు, అధికారులు సమన్వయంతో పనిచేసి పట్టణాభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పర్వతాలు, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.



# పంతుల తండా ప్రభుత్వ పాఠశాలలో యూనిఫాంల పంపిణీ జాప్యంపై బీజేపీ ఆందోళన

**అక్కన్నపేట, మన చౌరాస్తా :** అక్కన్నపేట మండలం పంతుల తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)ను బీజేపీ మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి నాయకత్వంలో పార్టీ నాయకులు గురువారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫాంలు అందించకపోవడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలోనే ఈ పరిస్థితి నెలకొనడం విచారకరమని అన్నారు. పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా విద్యార్థులకు యూనిఫాంలు అందించలేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న యూనిఫాంలను పంపిణీ చేసి, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన సౌకర్యాలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కరుణాకంటి నరేష్, మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్, మడక రవికుమార్, మండల కార్యదర్శి లావుడ్య రైనా నాయక్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు మాలోత్ రాజు నాయక్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గంగుల కుమార్, వడ్లూరి తేజ, గ్రామస్తులు పాల్గొన్నారు.


# మహిళా సంఘ సభ్యురాళ్లపై దాడి.. ఇద్దరికి గాయాలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో నవచైతన్య వివో జ్యోతి సంఘానికి చెందిన సభ్యురాళ్లు పోలు లలిత, బోడ స్వరూపలపై అదే గ్రామానికి చెందిన నాగమణి అనే మహిళ దాడి చేసిన ఘటన గురువారం చోటుచేసుకుంది. జ్యోతి గ్రామైక్య సంఘ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, నాగమణి సంఘం నుంచి తీసుకున్న శ్రీనిధి తదితర రుణాలకు సంబంధించిన సుమారు రూ. లక్ష బకాయిలను సకాలంలో చెల్లించకపోవడంతో గత నెల జరిగిన వివో సమావేశంలో సభ్యులు ప్రశ్నించారని తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన నాగమణి దుర్భాషలాడుతూ లలితపై దాడికి యత్నించగా, బాధితురాలు గత నెల 15వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురువారం రుణం చెల్లించాల్సిన రోజు కావడంతో, "నాపై పోలీసులకు ఫిర్యాదు చేశావు" అనే ఆగ్రహంతో నాగమణి లలిత, స్వరూపలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిందని సంఘ సభ్యులు ఆరోపించారు. బాధితులు చికిత్స పొందగా, నిందితురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘ సభ్యులు పోలీసులను కోరారు.




# సీనియర్ జర్నలిస్టు కృష్ణమూర్తినకి పరామర్శ

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి తల్లి మల్లమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్ సారంగపాణి, హనుమకొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సదయ్య, కొమ్మరెడ్డి రాజిరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**